




ఆర్‌ఎన్‌ఐ/2009/ 28733

స్థాపితం : 2003

# ఆంధ్రనాడు

తెలుగు దినపత్రిక

సంపుటి : 22 సంచిక: 273 తిరుపతి తేది :గురువారం 18 సెప్టెంబర్ 2025 పేజీలు : 08 ధర : రూ.6 PUBLISHED FROM TIRUPATI, CHITTOOR, ANNAMAIAH, ANANTHAPUR DISRICTS


## ఏపీ అభివృద్ధి చెందడానికి
# మూడు ప్రధాన కారణాలు

- లండన్‌లో నారా లోకేశ్
- గడిచిన 15 నెలల్లోనే ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు
- చంద్రబాబు వల్లే ఇది సాధ్యమైందని వెల్లడి
- క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో రాష్ట్ర రూపురేఖల మార్పు ఖాయం
- ఏఐ అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులకు ప్రత్యేక పాఠ్యాంశాలు
- పరిశ్రమల ఏర్పాటుకు అవరోధంగా ఉన్న నిబంధనల సరళీకరణ
- విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు-2025




**లండన్- ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17**

ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార నిర్వహణ వేగాన్ని (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) కేవలం మాటలకే పరిమితం చేయకుండా చేతల్లో చూపిస్తున్నామని, దీనికి నిదర్శనంగానే గడిచిన 15 నెలల్లో రాష్ట్రానికి 10 లక్షల కోట్ల రూపాయల భారీ పెట్టుబడులు సాధించగలిగామని రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'భాగస్వామ్య సదస్సు - 2025'కు ప్రపంచ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు లండన్‌లో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ - యూకే బిజినెస్ ఫోరం' రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్

- మిగతా 2లో..

## వచ్చే నెలలోనే విశాఖలో
# గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

- సీఐఐ సదస్సులో సీఎం చంద్రబాబు
- 2026 ఆగస్టు నాటికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధం
- పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్న సీఎం
- ఏపీలో బాధ్యతాయుతమైన ప్రభుత్వం అధికారంలో ఉందని స్పష్టం చేసిన చంద్రబాబు
- ప్రధాని మోదీ దేశానికి పెద్ద ఆస్తి అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో రెండంకెల వృద్ధి సాధిస్తామని ధీమా




**విశాఖపట్నం- ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17**

పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, రాష్ట్రంలో బాధ్యతాయుతమైన ప్రభుత్వం అధికారంలో ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కేవలం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మాత్రమే కాదని, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో తమతో ఎవరూ పోటీ పడలేరని ఆయన పారిశ్రామికవేత్త లకు భరోసా ఇచ్చారు. విశాఖపట్నంలో బుధవారం జరిగిన సీఐఐ- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ నివేదికను ఆవిష్కరించిన అనంతరం సీఎం కీలక ప్రకటనలు చేశారు.

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చేలా, విశాఖ కేంద్రంగా కీలక పరిణామాలు జరగనున్నాయని చంద్రబాబు వెల్లడించారు. ప్రపంచ ప్రఖ్యాత టెక్ సంస్థ గూగుల్‌కు చెందిన డేటా సెంటర్‌ను వచ్చే నెలలోనే విశాఖలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2026 ఆగస్టు నాటికి పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని సీఎం స్పష్టం చేశారు. అమరావతిలోనూ అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

ఏపీలో ఉన్న సుదీర్ఘ తీరప్రాంతంతో పాటు పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని ముఖ్యమంత్రి పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి అన్నారు. దీని కోసం ఏపీలో లాజిస్టిక్స్ రంగంపై దృష్టి పెట్టామని పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైల్వేలను సమన్వయం చేస్తూ రవాణా వ్యయాన్ని తగ్గిస్తామని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. విశాఖ, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, కడపతో పాటు ఓర్వకల్లు, పుట్టపర్తి లాంటి చోట్ల విమానాశ్రయాలు రాష్ట్రాన్ని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తున్నాయని స్పష్టం చేశారు. త్వరలో అమరావతిలోనూ

- మిగతా 2లో..

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న
# తుడా చైర్మన్...

- వంద రోజుల్లో మరో సమస్యకు పరిష్కారం..
- మామండూరు తుడా లేఔట్ సమస్య పరిష్కారం..
- పది రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం..
- హర్షం వ్యక్తం చేస్తూ తుడా చైర్మన్‌ను సన్మానించిన కస్టమర్లు..




**తిరుపతి- ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17**

రెండేళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఇచ్చిన మాటను వంద రోజుల్లోనే నిలబెట్టుకొని వందలాదిమంది కస్టమర్ల సమస్యను పరిష్కరించడంతో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. చంద్రగిరి మండలం మామండూరులోని తుడా లేఔట్ లో 139 ఫ్లాట్స్ ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ స్థలం 22 ఏ లో ఉందని చెప్పకుండా లేఅవుట్ వేసి కస్టమర్లకు విక్రయించారు. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగిపోయింది. లేఔట్ స్థలానికి మ్యాపింగ్ కి మధ్య వ్యత్యాసం ఉండడంతో ఫ్లాట్స్

- మిగతా 2లో..



- చంద్రగిరి డివిజన్‌లో ఇద్దరు డాక్టర్ల మధ్య సీటు కోసం పోరు
- చోద్యం చూస్తున్న తిరుపతి జిల్లా వైద్యాధికారి
- కావాల్సిన వారి కోసం డీఎంహెచ్ఓ సహాయం
- డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. వర్సెస్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ
- జిల్లా వైద్య శాఖ పరువు నువ్వుల పాలు
- ఒకరు పదోన్నతి మీద వచ్చిన వారు/ మరొకరు సిఫార్సు మీద వచ్చినవారు

# కుర్చీ కోసం.. సిగపట్లు

**తిరుపతి- ఆంధ్రనాడు**

ఆ సీటు నాదే అంటే ఆ సీటు నాదే అంటూ ఇద్దరు డాక్టర్ల మధ్య సిగబట్లు పట్టుకుంటే చోద్యం చూస్తున్నారు తిరుపతి జిల్లా వైద్యాధికారి. ఆయనకు కావలసిన వారి కోసం సాయం ఇద్దరు మధ్య నిప్పు రాస్తున్నారు.

తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చంద్రగిరి డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ ఓ సీటు కోసం అధికారులు ఎవరికి వారు అన్నట్టుగా ఆ సీటు నాదే అంటూ. ఆ సీటు నాదే అంటూ కుమ్ములాట మొదలైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒకరు పదోన్నతి పై రాగా మరొకరు జిల్లా వైద్య అధికారి సిఫార్సు మీద రావడంతో రగడ మొదలైంది.జిల్లా వైద్యశాఖ చంద్రగిరి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న డిప్యూటీ డిఎంహెచ్ఓ అధికారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చంద్రగిరి డివిజన్ సీటు కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిప్యూటీ డిఎంహెచ్వో కు కార్యాలయం నందు ఒక రూములో సీటును ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడకు ఇటీవల పదోన్నతి పై వచ్చిన డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ వెళ్లడంతో ఇటీవల జిల్లా మానిటరింగ్ కమిటీ అధికారిగా నియమితులైన పాకాల వైద్యాధికారికి డిప్యూటీ డి మ్ హెచ్ ఓ అధికారాలు ఇవ్వడంతో ఆ సీటు నాది అంటే నాదే అని ఇద్దరి మధ్య జగడం జరగడంతో జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో క్రింది స్థాయి సిబ్బంది లో చర్చనీయాంశంగా మారింది. ఈ అధికారి నీకు ఇక్కడ సీటు లేదు నువ్వు చంద్రగిరి దగ్గర కార్యాలయం చూసుకోవాలని చెప్పడంతో ఇద్దరు మధ్య తగువు తార స్థాయికి మారింది. దీంతో కింద స్థాయి సిబ్బంది కూడా ఆందోళన చెందుతున్నారు. ఎవరికి ఏం చెప్పాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. ఇంత వ్యవహారం జరుగుతున్న తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చూసి చూడనట్లు ఉంటూ ప్రేక్షకు పాత్ర వహించడం పట్ల పలు విమర్శలకు తావిస్తున్నది. ఉన్నత స్థానంలో ఉన్నవారు పరిపాలన పరంగా చర్చించుకోవాల్సిన వారు ఇలా సీట్లు కోసం ఇద్దరు మధ్య వైరం ఉండటం పట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో చర్చనీయాంశంగా మారింది. దీనిపై జిల్లా స్థాయి అధికారులు స్పందించి వైద్య ఆరోగ్యశాఖ ను గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్య ఆరోగ్య శాఖ వర్గాలు చర్చించుకుంటున్నారు. దీనిపై తిరుపతి జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజలకు సేవ చేపించాలని అక్కడ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.




# సానుభూతి కోసమే భూమన డ్రామాలు

## - జగన్ దగ్గర మెప్పుకోసం తహతహలాట

**తిరుపతి- ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17**

అధికారంలో ఉండేటప్పుడు ఇష్టానుసారంగా అక్రమంగా అర్జించిన భూమన కరుణాకర రెడ్డి, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి టీటీడీలో జరిగిన పలు విషయాలపై జరిగిన విచారణలో చర్యలు తీసుకునే పరిస్థితి ఏర్పడడంతో సానుభూతి కోసం భూమన కరుణాకర్ రెడ్డి తనదైన శైలిలో డ్రామాలు ఆడుతున్నారని, వీటిని ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని రాష్ట్ర యాదవ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో టిడిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భూమనను అరెస్టు చేపించుకోవడానికి సామాజిక మాధ్యమాల వేదికగా ఆయన కుమారుడు భూమన అభినయ రెడ్డి తహతహలాడుతూ పోస్టులు పెడుతున్నారన్నారు. అలిపిరి సమీపంలో శనీశ్వరుని విగ్రహం వద్దకు వెళ్లి మహావిష్ణువు అని చెబుతూ తిరుమల ప్రతిష్టతను, హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేశారన్నారు. ఈ విష ప్రచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా ప్రచారం చేయడం తీవ్ర అభ్యంతరకరంగా పరిగణిస్తున్నామన్నారు. మరోవైపు పాలకమండలి దీనిపై సవిదమైన వివరణ ఇస్తుండగానే, కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదు అయినట్టు, అరెస్టు చేసినట్లు ప్రచారం చేయడం విడ్డూరంగా

- మిగతా 2లో..

# సానుభూతి కోసమే భూమన డ్రామాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉందని, ప్రజలు ఎవ్వరు వారి మాటలు విని పరిస్థితులలో లేరన్నారు. విసుకు చెందిన తిరుపతి ప్రజలే తమ ఓటుతో బుద్ధి చెప్పిన భూమన కుటుంబంలో మార్పు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి ఉంటే ఈపాటికి అరెస్టు అయ్యి ఉంటారన్నారు. మా ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించదని, చట్ట ప్రకారం తప్పు చేసినవారికి శిక్ష తప్పదని అన్నారు. రూ.600 కోట్ల రూపాయల ఇంజనీరింగ్ పనులలో తనకు నచ్చినట్లుగా కాంట్రాక్టులు ఇప్పించుకుని, కోట్ల రూపాయలు కమిషన్లు దండుకోవడం ప్రజలందరికీ తెలుసన్నారు. నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, స్టేట్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ మాట్లాడుతూ తిరుమల బ్రహ్మోత్సవాలు వచ్చిన సమయంలోనే భూమన ఇలాంటి డ్రామాలు ఆడతారని, పోయినసారి కల్తీ లడ్డుపై, ఈసారి విగ్రహాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధి కోసం తహతహలాడుతున్నారన్నారు. తప్పు చేసిన వారందరికీ త్వరలోనే శిక్షలు ఉంటాయని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏపీయూఐడీసి డైరెక్టర్ పూకా విజయ్ కుమార్, తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి జశ్వంత్, రామారావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తుడా చైర్మన్...

(మొదటిపేజీ తరువాయి)

కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో తుడా చైర్మన్ గా డాలర్స్ దివాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే మామండూరు లేఔట్ లో పర్యటించారు. అక్కడ ఫ్లాట్స్ కొనుగోలుదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితోను, యువనాయకులు మంత్రి లోకేష్ గారితో చర్చించి మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ నారాయణ గారి చొరవతో 22 ఏ లో ఉన్న మామండూరు తుడా లేఅవుట్ భూములను 22 ఏ నుంచి తొలగించి కొనుగోలుదారులు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా నూతన జీవో తీసుకుని వచ్చారు. బుధవారం తుడా కార్యాలయంలో ప్లాట్స్ కొనుగోలుదారులతో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు, తుడా వీసి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గారు సమావేశం నిర్వహించి పది రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తమ రెండేళ్ల నిరీక్షణకు తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వంద రోజుల్లోనే డాలర్స్ దివాకర్ రెడ్డి గారు పరిష్కరించడంతో ఘనంగా సత్కరించారు.అదేవిధంగా తుడా వీసి మరియు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ లాభాపేక్షకన్న ప్రజాశ్రేయస్సే తుడా కర్తవ్యమని స్పష్టం చేశారు. తుడాలో ఫ్లాట్స్ కొనుగోలు చేసిన వారు నష్టపోకుండా ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి జీవో తీసుకుని వచ్చి వారి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు.

# డీఎస్సీ నియామకాల్లో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**పలమనేరు– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** ఇటీవల విడుదల చేసిన డి ఎస్ సి ...2025 ఫలితాల ఎంపికలో ఆప్షన్ కు కాకుండా మెరిట్ కు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నట్లు యూ టి ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎన్. సోమ చంద్రారెడ్డి పేర్కొన్నారు. గతంలో అన్ని డి ఎస్ సి లలో ఫలితాలను ప్రకటించడం, ధ్రువపత్రాల పరిశీలనప్పుడు ఏ పోస్టును ఎంపిక చేసుకొంటారోనని అడిగేవారన్నారు.అందుకు భిన్నంగా ఈ డి.ఎస్.సి దరఖాస్తు చేసేటప్పుడే ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసుకోవాలని,ఆ మేరకే పోస్ట్ కేటాయిస్తామని చెప్పడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఉపాధ్యాయ ప్రమోషన్ లలో కూడా రెండు సబ్జెక్టులకు అర్హత కలిగి ఉంటే దరఖాస్తు పరిశీలనప్పుడు వారిని ఆప్షన్ అడుగుతారని అటువంటిది డిఎస్సి నియామకాల్లో నిరాకరించడం సమంజసం కాదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉన్నత న్యాయస్థానం తీర్పును గౌరవించి మెరిట్ ప్రాతిపదికన ఉన్నత పోస్టు కు ఎంపికైన వారికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాగిమానుపెంట రోడ్డు పనులు ప్రారంభం 'ఆంధ్రనాడు' వార్తకు స్పందన



**బంగారుపాళ్యం–ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల కేంద్రం నుండి రాగిమానుపెంట రోడ్డు దుస్థితిపై గత వారం ఆంధ్రనాడు దినపత్రికలో వార్త ప్రచురించడం జరిగింది. వార్తకు స్పందించిన అధికారులు గురువారం జేసిపి సాయంతో రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ బాబు ప్రసాద్ మాట్లాడుతూ బంగారుపాళ్యం నుండి రాజమాను పెంటకు వెళ్లే రోడ్డు సంబంధించి రహదారి మరమత్తుల నిమిత్తం సిఫారసు చేయడం జరిగిందని దీంతో కొంతమంది ముందుకు వచ్చి రహదారి మరమత్తు పనులు జేసిబి సాయంతో ప్రారంభించడం జరిగిందని అన్నారు.త్వరలోనే రహదారి పనులు కూడా పూర్తిగా మరమత్తు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ సింగిల్ విండో చైర్మన్ నాగరాజ నాయుడు,టిడిపి నాయకులు కొండేటి శివ,బాలకృష్ణ నాయుడు,పులిమడుగు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



చెరువును తలపిస్తున్న రాగిమానుపెంట రోడ్డు

- చినుకు పడితే చిత్తడే - ప్రభుత్వాలు మారినా రోడ్డు పరిస్థితి మారలేదు

బంగారుపాళ్యం - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 11: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో రాగిమానుపెంటకు పోవు రోడ్డు సుమారు రెండు కిలోమీటర్లు వరకు పెద్దపెద్ద గుంతలు పడి చెరువులు మాదిరిగా అధ్వాన్నంగా తయారైంది. వర్షం పడితే ఎక్కడ గుంతో ఎక్కడ రోడ్డో అర్థం కాక వాహన చోదకులకు తరచూ ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చేరుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ రోడ్డును బాగు చేసిన వాళ్ళు లేరు. ఎమ్మెల్యే, ఎంపీలకు విన్నవించినా ఫలితం శూన్యం. ఈ మార్గంలో సుమారు 20 గ్రామాలు వరకు ఉంటాయి. ప్రతిరోజు స్కూల్ వ్యాన్లు, పాల వ్యాన్లు, ద్విచక్ర వాహనాలు వస్తూ పోతుంటాయి. అలాగే విద్యార్థులు, ప్రభుత్వ ప్రైవేట్ ద్యోగులు,ప్రతిదినం ఈ మార్గంలో వెళ్లి వస్తూ నరకాన్ని చూస్తున్నారు. ఈ మార్గంలోనే తమిళనాడులోని గుడియాతం, పరదరామికి వెళ్లి వస్తుంటారు. పాదచారులు అడుగు పెడితే అంతే సంగతులు. అధికారులకు నాయకులకు పలుమార్లు విన్నవించినా ఉత్తితి హామీలు తప్ప ఆచరణ లేదు. ప్రతిరోజు ఈమార్గం గుండా రైతులు వారు పండించిన పంటను చిత్తూరు, బంగారుపాళ్యం మార్కెట్ కు తీసుకెళ్లి వస్తుంటారు. ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఈరోడ్డుకు మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని 20 గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# వచ్చే నెలలోనే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు. హైదరాబాద్–అమరావతి–చెన్నైలను అనుసంధానిస్తూ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా వస్తుందన్నారు. అమరావతి నగరాన్ని గ్రీన్ ఫీల్డ్ నగరంగా నిర్మిస్తున్నామని.., విజయవాడ–గుంటూరులను అనుసంధానిస్తున్నట్టు తెలిపారు.

టెక్నాలజీ పరంగా దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నట్టు వివరించారు. అలాగే డేటా లేక్ ద్వారా ప్రభుత్వ శాఖల సమాచారాన్ని అనుసంధానం చేస్తున్నామని స్పష్టం చేశారు. వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌర సేవలను అందిస్తున్నామని వివరించారు. సేవల నాణ్యత కోసం ప్రైవేటు కంపెనీల తరహాలోనే ఈ సేవలకు రేటింగ్ కూడా కోరుతున్నామని అన్నారు. అలాగే జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ కేంద్రం తీసుకువచ్చిన సంస్కరణలు ఓ గేమ్ చేంజర్ గా మారనున్నాయని వివరించారు.

**ప్రధాని మోదీ దేశానికి పెద్ద ఆస్తి**

కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్‌తో రెండంకెల వృద్ధిని సాధించి తీరుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారని, ఆయన దేశానికి అతిపెద్ద ఆస్తి అని కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని, 2028 నాటికే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని అన్నారు. దీనికి అనుగుణంగానే, 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఒక స్పష్టమైన విజన్‌ను రూపొందించామని వివరించారు. 'ఒక కుటుంబం–ఒక పారిశ్రామికవేత్త' నినాదంతో ప్రతి కుటుంబంలో ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**గత ఐదేళ్లలో రాష్ట్రం నష్టపోయింది**

2019–24 మధ్య కాలంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పాలనాపరమైన లోపాల వల్ల ఆంధ్రప్రదేశ్ ఎన్నో సువర్ణావకాశాలను కోల్పోయిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

విభజన తర్వాత ఎదురైన సవాళ్లను తాము గతంలో అధిగమించామని, అయితే గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రగతి వెనక్కి వెళ్లిందని అన్నారు. ప్రస్తుతం ఏపీలో పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చే ప్రభుత్వం ఉందని, పెట్టుబడులకు ఎలాంటి ఢోకా లేదని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసి, రవాణా ఖర్చులను తగ్గించడం ద్వారా పరిశ్రమలకు మరింత అనుకూల వాతావరణం కల్పిస్తామని వెల్లడించారు.

# ఏపీ అభివృద్ధి చెందడానికి మూడు ప్రధాన కారణాలు

(మొదటిపేజీ తరువాయి)

వేగంగా అభివృద్ధి చెందడానికి మూడు ప్రధాన కారణాలున్నాయి. మొదటిది, మాకు సుస్థిరమైన, నిరూపితమైన నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఆయన అనుభవం ఇప్పుడు నవ్యాంధ్రకు దిక్సూచిగా మారింది" అని తెలిపారు. రెండో అంశం వ్యాపార నిర్వహణలో వేగానికి ప్రాధాన్యత ఇవ్వడమని, దీనికి ఉదాహరణగా ఆర్సెలర్ మిట్టల్ సంస్థ విషయాన్ని ప్రస్తావించారు. "భారత్‌లోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేస్తున్న ఆర్సెలర్ మిట్టల్ సంస్థ, తమకు ఎదురైన మూడు సమస్యలను మా దృష్టికి తీసుకురాగా, కేవలం 12 గంటల్లోనే వాటిని పరిష్కరించాం. అందుకే వారు నవంబర్‌లో నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నారు" అని వివరించారు. మూడో అంశం, తమ ప్రభుత్వంలో యువ నాయకత్వం ఎక్కువగా ఉండటమని, మంత్రుల్లో 17 మంది కొత్తవారేనని, స్టార్టప్ ఆలోచనా విధానంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామని పేర్కొన్నారు.

రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశంలో మరే రాష్ట్రం ఇంత సాహసోపేతమైన హామీ ఇవ్వలేదని లోకేశ్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చబోయే కీలక ప్రాజెక్టుల గురించి వివరిస్తూ, "దక్షిణ ఆసియాలోనే తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రానుంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ, విశాఖలో డేటా సిటీ ఏర్పాటుతో రాష్ట్ర రూపురేఖలే మారిపోతాయి. ముంబై కంటే రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్లు విశాఖకు రానున్నాయి" అని తెలిపారు. ఐటీ విప్లవాన్ని భారత్ అందిపుచ్చుకున్నట్టే, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దీనికోసం కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఏఐని ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెడుతున్నామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలున్న యువతను తయారుచేయడానికి అక్టోబర్‌లో 'నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.

పరిశ్రమల స్థాపనకు అడ్డంకిగా ఉన్న నిబంధనలను సరళీకృతం చేస్తున్నామని, ఇందులో భాగంగా కార్మిక సంస్కరణలు, ల్యాండ్ కన్వర్షన్, నాలా ట్యాక్స్ వంటి అంశాలపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ చేసిన సూచనలను కేవలం 45 రోజుల్లోనే అమలు చేశామని లోకేశ్ గుర్తుచేశారు. రాష్ట్రంలో 5,000 ఎకరాల్లో స్పేస్ సిటీ నిర్మించబోతున్నామని, ఇందులో భాగంగా 'స్కైరూట్' సంస్థకు వారం రోజుల్లోనే 300 ఎకరాలు కేటాయించామని తెలిపారు. విజన్ – 2047 లక్ష్యాలను చేరుకోవడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టెక్ మహీంద్రా యూరప్ బిజినెస్ హెడ్ హర్షుల్ అస్నానీ సంధానకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో యూకే డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, ఐసీఐసీఐ బ్యాంకు యూకే సీఈఓ రాఘవ్ సింఘాల్, ఏపీఐఐసీ వైస్ చైర్మన్, ఎండీ అభిషిక్త్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ అంతర్జాతీయ కంపెనీలకు చెందిన 150 మంది సీఈఓలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.



# సమాజానికి ఆదర్శంగా నిలిచిన విశ్వం విద్యార్థులు

### - తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా సేవా'




**తిరుపతి–ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచే దిశగా చేపట్టిన ఈ కార్యక్రమంలో విశ్వం స్కూల్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య,ఆంధ్రా ప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్, మన్నూరు సుగుణమ్మ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ "స్వచ్ఛమైన పరిసరాల ద్వారానే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యం అన్నారు.ముఖ్యంగా యువతరం ముందుకు వచ్చి సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్న ప్పటి నుంచే సామాజిక బాధ్యతా భావం పెంపొందించడం అత్యవసరమని, స్వచ్ఛత అంటే కేవలం శుభ్రత మాత్రమే కాదు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరియు సమాజానికి సేవ చేయడం అని అన్నారు.ఈ సందర్భంగా విశ్వం విద్యార్థులు స్వచ్ఛతపై నినాదాలు పలుకుతూ, శుభ్రతా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరి ప్రశంసలు అందుకున్నారు. "మా నగరం – మా బాధ్యత" అనే నినాదంతో తాము ఎల్లప్పుడూ సేవ చేసేందుకు సిద్ధంగా ఉంటామని విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతిలోని ప్రముఖ నాయకులు,వివిధ సంఘాల ప్రతి నిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సామాజిక న్యాయం, ఆత్మగౌరవ పోరాటాలకు ప్రతీక పెరియార్

### - కొనియాడిన బహుజన యువసేన అధ్యక్షులు పునీత్




**మదనపల్లి –ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17 :** బహుజన యువసేన ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో బుధవారం హేతువాది, సామాజిక సంస్కర్త పెరియార్ ఈ.వి.రామస్వామి నాయకర్ 146వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెరియార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీవైఎస్ అధ్యక్షుడు పునీత్ కుమార్ మాట్లాడుతూ. పెరియార్ జీవితం సామాజిక న్యాయం, ఆత్మగౌరవ పోరాటాలకు ప్రతీక. ఆయన చూపించిన మార్గం సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చింది. కులవివక్ష, మూఢనమ్మకాలు, అసమానతలకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు. పెరియార్ కేవలం వ్యక్తి కాదని, ఒక సిద్ధాంతమని, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఆయన కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీవైఎస్ నాయకులు జిలాని బాషా, నాగరాజు, శశికుమార్, హరికుమార్, వినయ్, తదితరులు పాల్గొని పెరియార్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు.

# మంత్రి అనగానిని కలిసిన షణ్ముగం



**చిత్తూరు– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను చిత్తూరు కోపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ పి. షణ్ముగం కలిశారు. ఈ మేరకు బుధవారం విజయవాడ సచివాల యంలో ఉన్న మంత్రిని ఆయన మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి తిరుమల శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో బీసీ భవన్ లు నిర్మించడానికి కావలసిన ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని, రాష్ట్రవ్యాప్తంగా బీసీ వసతి గృహాలకు స్థలాలు కేటాయించాలని షణ్ముగం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వెనుకబడిన వర్గాలకు కొరకు ప్రత్యేక బీసీ కాలనీలు ఏర్పాటు చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా బీసీ భవన్ లకు వసతి గృహాలకు స్థలాలు కేటాయించాలని, ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు తగిన ఆదేశాలు ఇచ్చామని ,అవసరం ఉన్న చోట తప్పకుండా వెనుకబడిన వర్గాల కాలనీలు సముదాయాన్ని నిర్మించడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## కాణిపాకం స్వామివారి 21 కేజీల
# లడ్డు ప్రసాదం రూ.6 లక్షల 25 వేలు

-వేలంపాటలో దక్కించుకున్నవారు
వికలాంగుల కళ్యాణ వేదిక సుభాష్ గుప్త హైదరాబాద్






**కాణిపాకం– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17 :** కాణిపాకం స్వామివారి లడ్డు ప్రసాదం 6,25,000. కాణిపాకం శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో నేడు చివరి రోజు తెప్పోత్సవం సందర్భంగా శ్రీ స్వామివారి మహా ప్రసాదం 21 కేజీల లడ్డు ను వేలం వేయడం జరిగినది. వేలంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, వికలాంగుల కళ్యాణ వేదిక సుభాష్ గుప్తా , హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ స్వామివారి మహా ప్రసాదం 21 రోజులు,21 కేజీల లడ్డూను 6,25,000 రూపాయలు దక్కించుకున్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబు, ప్రసాద్ దేవస్థానం అధికారులు, ఆలయ మాజీ చైర్మన్ మణి నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, పూర్ణచంద్రరావు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కమ్మవారి అన్నదాన సత్రం
# ట్రస్ట్‌కు రూ. 1,1116 విరాళం

- ట్రస్ట్ సభ్యులకి విరాళం అందజేసిన మద్దిపట్లపల్లి నాగేశ్వర చౌదరి



**కాణిపాకం– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17 :**కాణిపాకం కమ్మవారి అన్నదాన సత్రం ట్రస్ట్‌కి విరాళం. కాణిపాకలో నిర్వహించనున్న కమ్మవారి నిత్య అన్నదానం సత్రం ట్రస్ట్‌కి 1,1,116 రూపాయలు విరాళం ట్రస్ట్ సభ్యులకి అందజేసిన మద్దిపట్లపల్లి నాగేశ్వర చౌదరి, కుమారులు భార్గవ్, ప్రణీత్‌లు విరాళం అందజేశారు.

## డాక్టర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో
# ఎన్‌పీఎంసి కార్యక్రమం

**ఐరాల– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17 :** ఐరాల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో ఐసిఎంఆర్‌టీం వారు సీ.ఎం.సి. వేలూరు నుండి విచ్చేశారు ఎన్ పి ఎన్ సి పి ప్రోగ్రాంలో భాగంగా రక్తపోటు, మధుమేహం, సి ఓ పి డి, ఆస్తమా, రోగులను కమ్యూనిటీ పరిధిలో ఎలా గుర్తించాలి, స్క్రీనింగ్ నిర్వహించాలి, మేనేజ్మెంట్ చేయాలి, డైటరీ నోటిఫికేషన్, రిఫరల్ సిస్టం,ను ఎలా నిర్వహించాలో ఎం ఎల్ హెచ్ పి లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ను నిర్వహించారు. మొదటగా డాక్టర్ రెడ్డప్ప మాట్లాడుతూ... మన దేశంపై దేశ జనాభా పై నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రభావం ఎక్కువగా ఉంది అని వాటిని కమ్యూనిటీ పరిధిలో గుర్తించి ప్రజలలో అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తదుపరి డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ రక్తపోటు మధుమేహం సి ఓ పి డి రోగాలకు గల కారణాలు లక్షణాలు కాంప్లికేషన్స్ మేనేజ్మెంట్ మేనేజ్మెంట్ ఫర్ కాంప్లికేషన్స్ అంశాలను సుదీర్ఘంగా చర్చించి ఎమ్మెల్యే హెచ్‌పిలకు వివరించారు. హెచ్ డబ్ల్యు సి పరిధిలో దొరికే రిసోర్సెస్ ను సద్వినియోగ పరుస్తూ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్‌ని ఎలా చికిత్స ఇవ్వాలి ఎలా కాంప్లికేషన్స్ నివారించాలి అనే అంశాలను వివరించారు. దగ్గరలోని రెఫెరల్ సిస్టం ని వినియోగించుకోవాలని ప్రజలలో ముఖ్యంగా అవేర్నెస్ సెషన్స్ను కండక్ట్ చేయాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు లోకేష్ , జ్యోతిర్మయి, రేష్మ, గ్రేస్, శంకరి, పాల్ విన్ సూపర్వైజర్ చిన్నమ్మ , ఎమ్ ఎల్ హెచ్ పీ లు పాల్గొన్నారు.




## ఘనంగా భారత ప్రధాని
# నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు



**ఐరాల– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17 :** ఐరాల, పూతలపట్టు మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ హాజరయ్యారు. మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా భారీ కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై గర్వకారణంగా నిలుస్తోందన్నారు. ప్రజలకు మంచి పాలన, పారదర్శకత, అభివృద్ధి అనే లక్ష్యాలతో ముందుకు వెళ్తున్న ఆయనకు ఈ జన్మదినం సందర్భంగా మన అందరం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయాలని కోరారు. నరేంద్ర మోడీ దీర్ఘాయుష్మంతులై దేశానికి మరిన్ని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని
# చేతి, కుల వృత్తుల నాణ్యతను పెంచుకోవాలి





**రాయచోటి, పీలేరు– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** రకరకాల వృత్తులకు ఆద్యుడైన దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని చేతి, కుల వృత్తుల వారు తమలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని డిఆర్ఓ మధుసూదన్ రావు తెలిపారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్‌లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈ వేడుకలకు డిఆర్ఓ మధుసూదన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... విశ్వకర్మ ప్రోగ్రాంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్టేట్ ప్రోగ్రామ్‌గా ప్రతి ఒక్క జిల్లాలో ఏర్పాటు చేసే విధ ంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలి పారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడని చెప్పారు. కృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడం తోపాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారుచేశాడని ప్రతీతి. విశ్వకర్మను దివ్య వడ్రంగి అని కూడా భావిస్తుంటారన్నారు.



కర్మాగారాలు, పారిశ్రామిక ప్రాంతాలలో ఇంజనీరింగ్, ఆర్కిటెక్చరల్ వాళ్ళు మాత్రమే కాకుండా వడ్రంగులు, చేతి వృత్తుల వారు, హస్తకళాకారులు, మెకానిక్స్, స్మిత్‌లు, వెల్డర్లు, పారిశ్రామిక కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు మొదలైన వారు ఆయనను భగవంతుడిగా భావిస్తుంటారని, కార్మికులు విశ్వకర్మను కొలిచి తమ పరికరాలను, పనిముట్లను పూజిస్తారని, అలాగే రైతులు తమ నాగళ్ళు, ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారని డిఆర్ఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి సురేష్, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు, సిబ్బంది వివిధ చేతి కుల వృత్తుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లోన్ యాప్ సిబ్బంది వేధింపులతో
# యువకుడు ఆత్మహత్య



**పీలేరు– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** ఆన్లైన్ లోన్ యాప్ సిబ్బంది వేధింపులు తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పీలేరులో చోటు చేసుకుంది మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు పీలేరు పట్టణం కటు వకాలవ వీరికి చెందిన ముబారక్ (25) పీలేరు పట్టణంలోని కడప రోడ్లో చికెన్ సెంటర్ నిర్వహించుకుంటున్నారు ఈ క్రమంలో వ్యాపార నిమిత్తం ఆన్లైన్ లోన్ యాప్ లో అప్పు తీసుకుని వ్యాపారం సాగిస్తున్నాడు వ్యాపారం సరిగా జరగకపోవడంతో సమయానికి కంతులు చెల్లించలేదని సిబ్బంది వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు విషయం తెలుసుకున్న పీలేరు టిడిపి నాయకులు కోటపల్లి బాబు రెడ్డి, పురం రామ్మూర్తి, శ్రీనాథ్ రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, అమర్ నాథ్ రెడ్డి,నల్లారి రియాజ్ ,జనసేన పార్టీ రవి,తదితరులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకొని మార్చురీలో ఉన్న ముబారక్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా తెలిపారు ముబారక్ మృతి చెందడంతో మృతుడి భార్య, తల్లిదండ్రులు బోరుణ వినిపిస్తున్నారు ఈ మేరకు పీలేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# యాంటీ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు



**పీలేరు– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** కలికిరిలో బుదువారం హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్, గంజాయి పైన, సైబర్ క్రైమ్ పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించే మనది సదర్ కార్యక్రమంలో కలికిరి సిఐ పాల్గొనే విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేడం, అధ్యా పకులు విద్యార్థులు పాల్గొనరు.

# ఉచిత మెగా "పశు"వైద్యశిబిరం





**రేణిగుంట–ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ద్వారా ఆర్. అగ్రహారం,పరిసర గ్రామాల రైతులకు సంబంధించిన పశువులకు, జీవాలకు,రేణిగుంట ఏరియా వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. సునీత వారి బృంద సహకారంతో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి విశేషమైన స్పందన వచ్చింది.ఈ శిబిరానికి తీసుకొచ్చిన పశువులకు, జీవాలకు సంబంధించి ఈ వర్షాలకి ఎటువంటి సమస్యలు వస్తున్నాయి వాటి నివా రణోపాయాలను నీటిని, ఆహారాన్ని ఏ విధంగా అందించి సంరక్షించుకోవాలి దీనికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించి వాటి ఆరోగ్యపరంగా అన్ని తనిఖీలు చేసి తగిన ఇంజెక్షన్లు మందులను ఉచితముగా ఇవ్వడం జరిగింది.దీనితో పాటు వచ్చిన ప్రతి పశువుకి ,జీవానికి పురుగుల మందు తాగించి, పిడుదులకు మందును స్ప్రే చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏరియా వెటర్నరీ డాక్టర్ స్రవంతి, భూపతి ట్రస్టీ సుబ్బరత్నమ్మ , రాస్ సిబ్బంది గిరిప్రసాద్,అన్బలగన్, ఇందుమతి, జ్యోతి, స్వాతి, నాగమణి, శంకరయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న పీలేరు ఆర్టీసీ బస్టాండ్



**పీలేరు– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** పీలేరు ఆర్టీసీ ప్రాంగణంలో నిత్యం రద్దీగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో చినుకు పడితే ఆర్టీసీ బస్టాండ్ మొత్తం చెరువును తలపిస్తు ఉన్నది ప్రయాణికులు బస్సు ఎక్కాల అన్న మోకాల్లో నీళ్లలో కాలు పెట్టి బస్సు ఎక్కే పరిస్థితిలో ఉన్నారు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన సరైన పరిష్కారం మార్గం చూపలేదు ఇకనైనా ప్రజలను దృష్టిలో ఉంచుకొని నీళ్లు నిలువ ఉండకుండా వెళ్ళే విధంగా ఏర్పాటు చేయాలని బస్టాండ్కు వచ్చే ప్రయాణికులు కోరుతున్నారు.

# ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దు

**రేణిగుంట–ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దని తెలుగుదేశం పార్టీ కరకంబాడి క్లస్టర్ ఇంచార్జి బుజ్జి నాయుడు తెలియజేశారు. బుధవారం తారక రామా నగర్ హైస్కూల్ నందు స్వస్థనారీ స్వశక్తి అభియాన్ పరివార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బుజ్జి నాయుడు మాట్లాడుతూ... ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దని తెలిపారు. నిర్లక్ష్యం చేయడం వల్ల ఒక్కొక్కసారి ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఇది మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగు పరిచి మరిన్ని వైద్య సేవలను అందించడం కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మహిళల ఆరోగ్యం శక్తివంతమైన కుటుంబానికి



కీలకమన్నారు. ఈ అభియాన్ ద్వారా మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన పెరిగి పోషకాహారం పై శ్రద్ధ వహించి కుటుంబ స్థాయిలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రెడ్డి వారి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ నేటి నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ప్రాథమిక వైద్యం అందిస్తామన్నారు. అలాగే సెప్టెంబర్ ను పోషకాహార మాసంగా పాటిస్తూ పోషకాహారంతో కలిగే ప్రయోజనాలను గర్భిణీలు,బాలింతలు, చిన్నపిల్లలకు వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం అనే నినాదంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శివశంకర్, పుష్పలత, ఎం ఎల్ హెచ్ పి లు, నవీన్, యశ్వంత్, స్రవంతి, తేజ,ఆయేష, ఏఎన్ఎంలు, వల్లి, మంజుల, నాగమణి, సుప్రియ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



### రాష్ట్ర డీజీపీని కలిసిన

# అన్నమయ్య జిల్లా ఎస్పీ



**పీలేరు– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ బుధవారం విజయవాడలోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్‌ని. పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ నూతన ఎస్పీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. డిజిపి ఎస్పీతో మాట్లాడుతూ.. జిల్లా ప్రజల భద్రతను కాపాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేరాల నివారణకు పటిష్ట చర్యలు, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు సురక్షితంగా ఉండే వాతావరణం కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కఠిన నిబంధనల అమలుతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచేలా పారదర్శక సేవలు అందించాలని ఆదేశించారు. పోలీసు వ్యవస్థ లక్ష్యం నేరస్థులకు కఠిన శిక్ష ప్రజలకు న్యాయం అని స్పష్టం చేశారు. నూతన ఎస్పీ హామీ: ప్రజల భద్రత, న్యాయం, శాంతి స్థాపనలో తన వంతు కృషి చేస్తానని డీజీఎకి వివరించారు. డీజీపీ సూచనలను మార్గదర్శకంగా తీసుకుని జిల్లాలో చట్టవ్యవస్థను బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో సులభంగా అందుబాటులో ఉండే పోలీసింగ్ కొనసాగిస్తానని అన్నారు.

# తిరుపతిలో డిస్కం జేఏసీ ధర్నా




**తిరుపతి–ఆంధ్రనాడు, సెప్టెంబర్17:** రాష్ట్ర విద్యుత్ జేఏసీ పిలుపుమేరకు తిరుపతి ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం వద్ద మూడవ రోజు భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. బుధవారం సుమారు 200 మంది కార్మికులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, మేనేజ్మెంట్ ఏకపక్ష ధోరణిని తీవ్రంగా విమర్శించారు. జేఏసీ చైర్మన్ వి.దేవేంద్ర రెడ్డి కాంట్రాక్టు కార్మికులకు పిఆర్సి అరియర్స్, డైరెక్ట్ పేమెంట్, జేఎల్ఎం గ్రేడ్–2 రెగ్యులరైజేషన్, 1999–2004 లో నియమితులకు ఈపీఎఫ్–జిపిఎఫ్ సౌకర్యం, రిటైర్డ్ కార్మికులకు అన్లిమిటెడ్ మెడికల్ వంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కో–చైర్మన్ నాగరాజు, కన్వీనర్ మురళీధర్ తదితరులు మాట్లాడుతూ ట్రైపార్టీ అగ్రిమెంట్, ఎంవోయూ ప్రకారం మేనేజ్మెంట్ వ్యవహరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో జిల్లా జేఏసీ చైర్మన్ వెలకటూరి గోపి, నాయకులు ఐ.సుబ్రహ్మణ్యం, జయమణి, చలపతి, అభినయ్ కార్తీక్, బాలకృష్ణ, వేణుగోపాల్, మహదేవ రెడ్డి, శశిధర్ రెడ్డి, గుణశేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ జన్మదినాన పలు సేవా కార్యక్రమాలు



**పీలేరు– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** భారతదేశ 14వ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని సంజీవ గాంధీ డిగ్రీ కళాశాలలో ఎన్ సి సివిద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బిజెపి నాయకులు పాల్గొని వారికి పళ్లు పంపిణీ చేశారు. అనంతరం వారిని అభినందించారు. బిజెపి నాయకులు వైద్యులతో కలిసి "స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్" నూతన ఆరోగ్య ప్రచార కార్యక్రమం, మహిళలు, పిల్లలు ఆరోగ్య సేవలను మరింత బల పరచడం, వారికి అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించడం ఆరోగ్యం పై అవగాహన పెంచడం వంటి లక్ష్యాలు అమలు చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కూటిమి శ్రేణులు, వైద్య సిబ్బంది అందరూ కలిసి కరపత్రాలు విడుదల చేశారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో టీబీ పేషెంట్లకు పౌష్టిక ఆహార కిట్లు అందజేశారు.

అనంతరం మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ కు కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నేటి నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు దేశవ్యాప్తంగా "సేవా పక్వాడి" పేరుతో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన కూటమి శ్రేణులు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



### ప్రధాని మోదీ నేతృత్వంలో

# వికసిస్తున్న భారతదేశ అభివృద్ధి

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, సీనియర్ నాయకులు చల్లపల్లె**

**- టీస్టాల్ ఆనంద్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**



**మదనపల్లి –ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17 :** పట్టణం లోని నిమ్మనపల్లి సర్కిల్ వద్ద ఆనంద్ టీ స్టాల్ ఎదుట భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. టీ స్టాల్ నిర్వాహకులు ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్, రాజంపేట పార్లమెంట్ ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్తో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు. కేక్ కట్ చేసి పంచిపెట్టడంతో పాటు ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి, శాంతి, ప్రజా సంక్షేమ మార్గంలో ముందుకు సాగుతోంది. వికసిత్ భారత్ సంకల్పంతో ఆయన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుపుతున్నారు అన్నారు. స్వచ్ఛ భారత్, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి పథకాలు కోట్లాది భారతీయులకు ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు. మోదీకి సుదీర్ఘాయుష్షు, ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా ప్రధాని జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న టీ స్టాల్ ఆనంద్‌ను నేతలు అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచితంగా టీ ంపిణీ చేశారు. అనంతరం ఆర్.జె. వెంకటేష్ మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో దేశం ఏకతాటిపై నడుస్తోందని, ఆపరేషన్ సింధూరుతో ప్రపంచానికి భారతశక్తిని చాటిచెప్పారని తెలిపారు. ఈ వేడుకల్లో బీజేపీ, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలకు జోస్ లుక్కాస్ వితరణ

**పలమనేరు–ఆంధ్రనాడు,సెప్టెంబర్ 17 :** చిత్తూరు జోస్ లుక్కాస్ సంస్థ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా గంగవరం మండల ంలోని గండ్రాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 1,62,000 విలువలతో కూడిన ఫర్నిచర్



ఇతర సామాగ్రిని అంద జేశారు. ఆ సంస్థ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలలకు ఈ పరికరాలను అందిస్తున్నది. ఇందులో భాగంగా ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు డస్కులు, చైర్స్, మరియు వాటర్ డ్రమ్ములను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లికార్జున, ఎంపిటిసి భాస్కర్, గ్రామ పెద్దలు బత్తేగౌడ్, ప్రకాష పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోపీనాథ్, ప్రధానోపాధ్యాయులు నాగరాజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సంస్థ వితరణకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలలో తమ సంస్థ ఎప్పుడు ముందుంటుందని జోస్ లుక్కాస్ సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. భవిష్యత్తులో పేద విద్యార్థులకు మరింతగా సహాయం అందిస్తామని ప్రతినిధులు హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఓ వరం

**- పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్**

**- సీఎం సహాయ నిధి చెక్కు అందజేత**

**ఐరాల– ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** ఐరాల, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే మురళీ



మోహన్ కార్యాలయంలో ఐరాల మండలం, వినాయకపురం గ్రామానికి చెందిన లబ్ధిదారుడు చంద్రగిరితేజాకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 81,797 చెక్కును ఎమ్మెల్యే మురళీమోహన్ అందజేశారు. సీఎం సహాయ నిధి చెక్కు అందుకున్న చంద్రగిరితేజా సీఎం కి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న పేదలు సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కో–ఆర్డినేటర్ గిరిధర్ బాబు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్‌ను సన్మానించిన ప్రెస్ క్లబ్ కార్యవర్గం



**తిరుపతి–ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ను బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి, కార్యదర్శి బాలచంద్ర నేతృత్వంలో కార్యవర్గ సభ్యులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు సహకారం అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. తనకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు అంటే ఎంతో గౌరవం, అభిమానం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ విజయ్ యాదవ్, కో ఆప్షన్ మెంబర్లు తులసి కుమార్, కృష్ణ యాదవ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### స్వచ్ఛత హి సేవలో పట్టణ

# ప్రజలు భాగస్వాములు కావాలి

**- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు**

**- బెంగళూరు బస్టాండ్ వరకు ర్యాలీ**



**మదనపల్లి –ఆంధ్రనాడు,సెప్టెంబర్ 17 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్



బాషా పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ కె. ప్రమీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత హి సేవ ర్యాలీకి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు సమిష్టిగా కృషి చేసి మదనపల్లికు స్వచ్ఛత హి అవార్డులు వచ్చేలా చూడాలి అన్నారు. అనంతరం కమిషనర్ కె. ప్రమీల మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుండి అక్టోబర్2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజూ పరిసరాల పరిశుభ్రతపై కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్టు చెప్పారు. తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్తకుండీలలో వేయాలని, పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీగా బెంగళూరు బస్టాండ్ వరకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు ఎస్.ఆర్. షంషీర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు, చేనేత విభాగ రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, రామిశెట్టి కృష్ణ (కమలామ్రి), డ్యాన్స్ రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాన మంత్రి జన్మదిన వేడుకలు





**తిరుపతి ప్రెస్ క్లబ్ - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** తిరుపతి గాంధీ రోడ్డు లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి రాయులు ఆధ్వర్యంలో బుధవారం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75 వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మొదటగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి 100 మంది టీబీ పేషెంట్లకు టీబీ కిట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి రాయులు మాట్లాడుతూ నరేంద్ర మోదీ భారతదేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తున్నారని, దేశంలో టీబీ పేషెంట్లు ఎవరూ ఉండకూడదనే మంచి ఆలోచన చేసిన సందర్భంగా మేము కూడా టీబీ పేషెంట్లు ఆరోగ్యంగా ఉండాలని కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, నరేంద్ర మోదీ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని, భారత దేశాన్ని ఇతర దేశాలతో పోటీపడి మరిన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాను ప్రకాశ్ రెడ్డి, న్యాయవాది అజయ్ కుమార్, ట్యూబర్ కొలసిస్ అధికారి డాక్టర్ శైలజ, రుయా హాస్పిటల్ టీబి సిబ్బంది లోకేష్ బాబు, మురళిధర్, మహేశ్వరి, శిరీష, కళ, నగర బిజెపి నాయకులు, కార్యాలయ సిబ్బంది, బండి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## టీటీడీలో గిరిజన గోవిందం ఏర్పాటు చేయాలి

**- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి వినతి**

**- ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ బానావత్ మునీంద్ర నాయక్**



**తిరుపతి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** బుధవారం తిరుమలలోని పద్మావతి వసతి గృహంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ మేరకు వినతి పత్రంలో ఆయన ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, గిరిజన ప్రాంతాలలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో "గిరిజన గోవిందం" కార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది, అందుకు గవర్నర్ వారు సానుకూలంగా స్పందించి, త్వరలోనే తితిదే అధికారులతో చర్చించి సానుకూల నిర్ణయం తెలియజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇందుకు గాను గవర్నర్ కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామకృష్ణ, రాజ్ కుమార్, శ్రీనివాసులు, సరస్వతమ్మ, హరికృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతి

**- చిత్రపటానికి నివాళులర్పించిన డీఆర్**



తిరుపతి కలెక్టరేట్ - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17: విశ్వకర్మను మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారనీ డిఆర్ఓ నరసింహులు తెలిపారు. బుధవారం తిరుపతి కలెక్టరేట్లోని సమావేశ మందిరములో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ కుమార్ రెడ్డితో కలిసి జిల్లా రెవిన్యూ అధికారి (డిఆర్ఓ) నరసింహులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. సృష్టికి ముందే విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను సృష్టించారని, మొట్టమొదటి వాస్తు శిల్పిగా వారిని భావిస్తారని తెలిపారు. మన రాష్ట్రం కంటే ఉత్తరాంధ్ర రాష్ట్రంలో విశ్వకర్మకు ప్రాముఖ్యత కలిగి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగ జరుపుకోవడం జరుగుతుందని, కుమ్మరి, వడ్రంగి కంచు, శిల్పి, స్వర్ణకారుడు తదితర వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేలా ఎనలేని కృషి చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరు విశ్వకర్మను ఆదర్శంగా తీసుకొనీ సన్మార్గంలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ, సిబ్బంది, బీసీ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బైరెడ్డిపల్లి ఎంపీడీవోగా ఆర్.చంద్రశేఖర్ రెడ్డి



బైరెడ్డిపల్లి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17: బైరెడ్డిపల్లి మండల ఎంపీడీఓగా ఆర్ చంద్రశేఖర్ రెడ్డి నియమితు లయ్యారు. ఆయన బుధవారం పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజల సహకారంతో బైరెడ్డిపల్లి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కడప జిల్లాలోని విఎన్ఆర్ పల్లిలో 4 సంవత్సరాలు ఏఓగా ఉన్న సమయంలోనే పదోన్నత లభించడంతో ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించారు. నేడు కడప జిల్లా నుండి చిత్తూరు జిల్లా కు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మండల తెదేపా అధ్యక్షులు బి ఎం రాధకిషోర్ గౌడును మర్యాద పూర్వకంగా కలిశారు.

# భారతదేశ ప్రజల ఆశాకిరణం మోదీ

**- ఘనంగా మోడీ 75 వ పుట్టినరోజు వేడుకలు - బీజేపీ నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి**



**తిరుపతి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని తిరుపతి బిజెపి పార్టీ కార్యాలయం, తాతయ్యగుంట గంగమ్మ ఆలయం వద్ద రాష్ట్ర, జిల్లా, నగర స్థాయి బిజెపి నాయకత్వం ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి బిజెపి నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డగా, 140 కోట్ల భారతీయుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన నరేంద్ర మోడీ దేశ ప్రగతికి దారితీసిన మహానాయకుడిగా నిలిచారని, దేశ ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తూ, భారతదేశాన్ని అన్ని రంగాల్లో గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లిన నాయకత్వం ఆయనకు ప్రత్యేకతనిస్తూ గర్వంగా గుర్తించాలని నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు, గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు, అనంతరం దేశ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు ప్రజల సంక్షేమానికి అంకితభావంతో సేవలందించి, ప్రజల జీవనోన్నతికి ప్రధాన పాత్ర పోషించిన మోడీని మనం గర్వంగా ఉంచుకోవాలని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరం, మొక్కలు నాటే కార్యక్రమం, అన్నదాన సేవలతో పాటు ఇతర సామాజిక సేవ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. అంతేకాకుండా, శ్రీ వెంకటేశ్వరస్వామి పద్మావతి అమ్మవారు, తిరుపతి గ్రామ దేవత గంగమ్మ తల్లి ఆశీస్సులతో పాటు, దేశ ప్రజల ఆశీస్సులతో నరేంద్రమోడీ ఆరోగ్య వంతమైన, ఆనంద భరితమైన పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## రేణిగుంటలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్



**రేణిగుంట - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** దేశ వ్యాప్తంగా ప్రారంభమైన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని రేణిగుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల అభివృద్ధి కార్యాలయాలలో రేణిగుంట గ్రామ సర్పంచ్ నాగేశం ప్రారంభించారు. ఆరోగ్యవంతమైన మహిళలు, శక్తివంతమైన కుటుంబాల కోసం మనం అందరూ కలసి కృషి చేద్దామని హెల్త్ సూపర్వైజర్ పిలుపునిస్తూ అందరూ లక్ష్య సాధనకు ప్రతిజ్ఞ చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజస్విని, డాక్టర్ జుబేర్ అహ్మద్ మాట్లాడుతూ17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 వరకు దేశ ఆరోగ్య దృశ్యం మారేలా దేశవ్యాప్తంగా వైద్య,ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు జరిగిందినీ, ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద ప్రసూతి ప్రయోజనాల పంపిణీ ఇతర ప్రచార కార్యక్రమాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. మహిళలకు వైద్య పరీక్షలు మరియు ఆరోగ్య సేవలు, చెవి, ముక్కు, గొంతు, కంటి, రక్తపోటు, రక్తంలో చక్కెర, దంత పరీక్ష క్యాన్సర్ (నోటి, స్థన, గర్భాశయ పరీక్షలు, రోగ నిరోధక టీకాలు, గర్భిణీ స్త్రీల కోసం యాంటినేటల్ చెకప్, అనీమియా పరీక్ష, టెలిమెడిసిన్ సౌకర్యాలు, క్షయవ్యాధి, పరీక్ష, సికిల్ సెల్ అనీమియా, ప్రత్యేక వైద్య సలహాలు, ఇచ్చి అవగాహన పరిచారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, వెల్‌నెస్ అంశాలపై బోధన, ఊబకాయం తగ్గింపు, చక్కెర, నూనె వాడకాన్ని 10% తగ్గించడం, స్థానిక, ప్రాంతీయ ఆహార ప్రోత్సాహం, బాల్యంలో, శిశువుల ఆహారపు అలవాట్లు, రుతుక్రమ పరిశుభ్రత మరియు పోషకాహారం ప్రోత్సాహం, ఇంటికి తీసుకెళ్లే ఆహారపు ప్యాక్ పంపిణీ, గర్భిణీస్త్రీకి తల్లి, శిశు రక్షణ కార్డు ప్రధానం, ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన నమోదు, ఆయుష్మాన్ వయో వందన కార్డు,సికిల్ సెల్ కార్డు, పోషణ ట్రాకర్‌లో లబ్ధిదారుల నమోదు, ఆరోగ్య కార్యక్రమంలో పౌరుల సక్రియాత్మక భాగస్వామ్యం, రక్తదాన శిబిరాలు, నిక్షయ మిత్ర వాలంటీర్ నమోదు, అవయవ దానం నమోదు ప్రక్రియ, ఆరోగ్య వంతమైన మహిళ, శక్తవంత మైన కుటుంబమే వికసిత్ భారత్ లక్ష్యానికి శులభమైన మార్గమని వైద్యులు పేర్కొన్నారు. మహిళలు, పిల్లలు తమ సమీపంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లేదా అంగన్వాడీ సెంటర్‌లో పై సేవలను పొంది శక్తి వంతమైన కుటుంబం అనే లక్ష్యం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లు నాగరాజు, కామరాజు, అనూరాధ, సుమశ్రీ, ఎమ్ఎల్హెచ్పీలు, ఇతర ఆరోగ్యసిబ్బంది, ఆశాకార్య కర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ

## ప్రభుత్వ వైద్య కళాశాలల ఎదుట ఆందోళన

**- వైయస్ఆర్ యువజన విభాగం రీజినల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి**



**తిరుపతి ప్రెస్ క్లబ్ - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ, పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 19 న ( శుక్రవారం) ప్రభుత్వ వైద్య కళాశాలల ఎదుట ఆందోళన చేపట్టనున్నట్లు వైయస్ఆర్ యువజన విభాగం రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ మెడికెల్ కళాశాలల ఎదుట ఆందోళనలో భాగంగా రేపు మదనపల్లెలోని నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజి వద్ద యువజన,విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో నిజానిజాలును ప్రజలకు వివరించే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని, వైద్య విద్యను వ్యాపారంగా చేయాలని చూడటం దారుణమన్నారు. పిపిపి విధానంలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే యోచన విరమించాలన్నారు. గత జగన్ ప్రభుత్వం 17 వైద్య కళాశాల నిర్మాణానికీ 185 ఎకరాలు భూ సేకరణ చేసిందని, భూ సేకరణకు ఎటువంటి బకాయిలు లేవనీ వివరించారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఎక్కడైనా ఒక మెడికల్ కాలేజ్ అయినా పెట్టారా అని ప్రశ్నించారు. మిగిలిన మెడికల్ కళాశాలలు పూర్తి చేస్తే, జగన్ కు పేరు వస్తుందని దురుబుద్ధితో కూటమి కుట్రలకు తెరలేపిందని అన్నారు. శాసనసభ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని మార్చుకోవాలని తెలిపారు. రేపు జరగబోయే చలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కార్యక్రమానికి వివిధ ప్రజా సంఘాల మద్దతు కోరామని తెలిపారు. యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో రేపు ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి ప్రజలకు నిజాలు తెలిపే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

### అఖిలభారత ప్రజాస్వామ్య

## మహిళా సంఘం నాయకుల ఎన్నిక





**రేణిగుంట - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** అఖిలభారత ప్రజాస్వామ్య మహిళా సంఘం రేణిగుంట మండల కమిటీ 17 మందితో ఎన్నికయ్యారు. ఐద్వా రేణిగుంట మండల కమిటీ అధ్యక్షురాలుగా భారతి, ప్రధాన కార్యదర్శిగా కొండ్రెడ్డి ఈశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి లక్ష్మి ప్రకటనలో తెలిపారు. అఖిలభారత ప్రజాస్వామ్య మహిళా సంఘం రేణిగుంట మండల మహాసభ రేణిగుంట జి.యం. వీధిలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఎంపీటీసీ సభ్యురాలు ఎన్. రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయి లక్ష్మి హాజరైన సందర్భంగా ఐద్వా రేణిగుంట మండల నూతన కమిటీ 17 మందితో ఎన్నిక జరిగింది. ఐద్వా రేణిగుంట మండల అధ్యక్షురాలుగా భారతి, ప్రధాన కార్యదర్శిగా కొండ్రెడ్డి ఈశ్వరమ్మను ఈ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్. రాజేశ్వరి, లక్ష్మి, జాయింట్ సెక్రటరీగా ఎస్. సత్య శ్రీ, శిరీష, ధరణి, కమిటీ సభ్యులుగా సుప్రజ, శాంతి, నూర్జహాన్, అమ్ములు, కుమారి, పద్మావతి, ఎం.లక్ష్మి, సులోచన, లక్ష్మి, కో ఆప్షన్ సభ్యురాలుగా ఒక్కరు, మొత్తం 17 మంది ఏకగ్రీవంగా ఎన్నిక జరిగిందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి లక్ష్మి బుధవారం నాడు పత్రిక ప్రకటన ద్వారా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఐద్వా రేణిగుంట మండల అధ్యక్ష కార్యదర్శులు భారతి, కొండ్రెడ్డి ఈశ్వరమ్మ మాట్లాడుతూ రేణిగుంట మండలంలో మహిళలకు ఏ సమస్య వచ్చినా ఐద్వా మహిళ సంఘం కమిటీ వారికి అండగా నిలబడుతుందని, స్త్రీల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వంతోనూ అధికారులతోనూ రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు.

# ఘనంగా పీఎం మోదీ జన్మదిన వేడుకలు

## - కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్, చైర్మన్ డాక్టర్ పి.సి.రాయులు






**తిరుపతి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** తిరుపతి గాంధీ రోడ్‌లోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో, చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు అధ్యక్షతన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, అజయ్ కుమార్ ప్రత్యేకంగా హాజరయ్యారు. జన్మదిన వేడుకలో కేక్ కట్ చేయడం, మిఠాయిలు పంచడం జరిగింది. అనంతరం 100 మంది టీబీ (ట్యూబర్క్యులోసిస్) పేషెంట్లకు ప్రత్యేకంగా టీబీ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.., కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను తిరుపతి నగరంలో ఘనంగా నిర్వహించడం ఎంతో గర్వాన్నిచ్చే విషయమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందించే దిశగా పోటీపడుతూ, ప్రజలకు సుసంపన్న జీవన విధానాన్ని అందిస్తున్నారని తెలియజేశారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో సేవగా ఉంటున్నాయని అభినందించారు. డాక్టర్ పి.సి. రాయులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తూనే ఉన్నారని, ప్రత్యేకించి ఆరోగ్య పరిరక్షణ రంగంలో గౌరవప్రదమైన చర్యలతో ప్రజల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఈ జ్ఞాపకరోజున టీబీ పేషెంట్లకు కిట్స్ పంపిణీ చేయడం ద్వారా ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన పెంపొందించడం జరిగిందని, ప్రధాని ఆలోచన ప్రకారం దేశంలోని ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలని మనం కోరుకుంటున్నామని తెలియజేశారు. బిజెపి నాయకులు, ప్రముఖ న్యాయవాది అజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ పి.సి. రాయులు సమాజానికి చేస్తున్న సేవలకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ ట్యూబరు కొలోసిస్ అధికారిణి డాక్టర్ శైలజ, రుయా ఆసుపత్రి టీబీ సిబ్బంది లోకేష్ బాబు, మురళీధర్, మహేశ్వరి, జెవిడాబి, శిరీష, కళాప్రియ, స్థానిక బిజెపి నాయకులు, కార్యాలయ సిబ్బంది బండి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంవోయూ అమలు కోసం డిస్కం ఉద్యోగుల ఉద్యమం

## - ఖాళీ పోస్టుల భర్తీకి డిస్కం జేఏసీ విజ్ఞప్తి



**తిరుపతి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** రాష్ట్ర విద్యుత్ జేఏసీ ఇచ్చిన దశల వారి ఆందోళన కార్యక్రమాల పిలుపుమేరకు, తిరుపతి ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద 3 వ రోజు భోజన విరామ సమయంలో ధర్నా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిస్కం జెఏసి నాయకులు 200 మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిస్కం జేఏసీ చైర్మన్ వి.దేవేంద్ర రెడ్డి మాట్లాడుతూ.., మేనేజ్మెంట్ అవలంబిస్తున్న ఏకపక్ష ధోరణిని ఎండగట్టారు. మేనేజ్మెంట్ వారితో కుదుర్చుకున్న ఎంవోయూ ప్రకారం ఆర్డర్స్ ఇవ్వకుండా జాప్యం చేస్తున్నందుకు, అదేవిధంగా కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన పిఆర్సి అరియర్స్ను వెంటనే ఇవ్వాలని జేఎల్ఎం గ్రేడ్ 2 కార్మికులకు డిపార్ట్మెంట్ రెగ్యులర్ జేఎల్ఎమ్స్ లాగానే వర్క్బార్క్స్ ఉండాలని, వారిని రెగ్యులర్ చేయాలని తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు థర్డ్ పార్టీ లేకుండా డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలని తెలిపారు. 1999 నుండి 2004 వరకు రిక్రూట్ అయిన వారికి ఈపీఎఫ్ టు జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. రిటైర్ అయిన కార్మికులకు, రెగ్యులర్ కార్మికులకు అన్లిమిటెడ్ మెడికల్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. అదేవిధంగా 1993 బ్యాచ్ వారికి ఉన్న జీతభత్యాల వ్యత్యాస సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఓఅండ్ఎం నుండి జూనియర్ ఇంజనీర్, జూనియర్ అసిస్టెంట్ కన్వర్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని తెలిపారు. డిస్కౌంట్ చేసి కోచ్ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ.., కంపెనీలకు కార్మిక నాయకులకు మధ్య కుదిరిన ట్రై పార్టీ అగ్రిమెంట్ ప్రకారం మేనేజ్మెంట్ నడుచుకోవాలని మరి అదే విధంగా కార్మికులకు రావలసిన సాధారణమైన సమస్యలను పరిష్కరించాలని మాత్రమే కోరమేకాని తీర్చలేనివి మేము కోరడం లేదని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఉద్యోగులపైన పని భారాన్ని తగ్గించాలని తెలిపారు. డిస్కం కన్వీనర్ మురళీధర్ మాట్లాడుతూ.., మేనేజ్మెంట్ కు కార్మిక సంఘాలకు కుదిరిన ట్రైపార్టీ అగ్రిమెంట్ ప్రకారం, ఎంవోయుల ప్రకారం వెంటనే సమస్యల పైన పరిష్కారం చూపాలని లేకుంటే రాష్ట్ర జేఏసీ ఇచ్చిన దశల వారి ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిస్కం నాయకులు వైస్ చైర్మన్ ఐ.సుబ్రహ్మణ్యం, జయమణి, చలపతి, తిరుపతి జిల్లా జేఏసీ చైర్మన్ వెలకటూరి గోపి, అభినయ్ కార్తీక్, బాలకృష్ణ, వేణుగోపాల్, మహదేవరెడ్డి, శశిధర్ రెడ్డి, గుణశేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ జన్మదిన వేడుకల్లో అన్నప్రసాద వితరణ



**తిరుపతి ప్రెస్ క్లబ్ - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** దేశ రాజకీయాలలో నరేంద్రమోదీ ని కోట్లాది మంది అభిమానిస్తున్నారని, ఆయన దేశభక్తికి తిరుగులేదని, కుటుంబంతో సహా సర్వస్వాన్నీ త్యాగం చేసి, ప్రపంచంలోనే భారత్ ను ఓ అగ్రరాజ్యంగా మార్చేందుకు అహర్నిశలూ కృషి చేస్తున్నారని బీజేపీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి గాలి పుష్పలత నవీన్ కుమార్ రెడ్డి గుండాల గోపీనాథ్ రెడ్డి లు కొనియాడారు. దేశప్రదాని నరేంద్ర మోదీ 75 వ జన్మదినోత్సవం సందర్భంగా, తిరుపతిలోని శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదాలను వితరణగా అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశ రాజకీయాలపైనే కాదు, ప్రజల మనోభావాలపై కూడా బలమైన ముద్ర వేసిన మోదీ, 75 ఏళ్లు పూర్తి చేసుకుని బుధవారం 76 వ పడిలో అడుగుపెట్టారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, గాలి పుష్పలత, నవీన్ కుమార్ రెడ్డి, గుండాల గోపీనాథ్, గంగమ్మ గుడి నెంబర్ తమ్మిశెట్టి చంద్రశేఖర్, రాయల్ బిజెపి నాయకులు కట్టమంచి చంద్రబాబు యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, గంధం వెంకట ముని, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, సుధాకర్, పురోహితుడు సురేష్ స్వామి, రంగస్థలి కార్యదర్శి కేవన్ రాజా, సభ్యులు పొన్నాల జేజిరెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందరెడ్డి, చంగల్ రాయులు, లోకనాథం, అన్నా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, అక్కిపల్లి మునికృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ ఆరోగ్యం

# మహిళా ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది



**చంద్రగిరి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** కుటుంబ ఆరోగ్యం ఆ ఇంటిలోని ఆరోగ్యంపై ఆధార పడుతుందని డాక్టర్లు కుసుమ, శిరీష అన్నారు. చంద్రగిరి మండలం దిగువరెడ్డి వారి పల్లి లో మహిళల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభి యాన్ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ రేవతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంటిలో మహిళా ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం బాగుంటుందన్నారు. మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను రూపొందించి అమలు చేస్తున్నదని వివరించారు. పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవచ్చునని తెలిపారు. ఈ శిబిరంలో క్యాన్సర్, కంటి, నోరు, క్షయ, మొదలగు పరీక్షలు చేసి అవసరమైన వారిని చంద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి సిఫారు చేశారు. ఈ కార్యక్రమం లో పర్యవేక్షకులు వాసుదేవ రెడ్డి, శ్యామల, వెంకటరమణ, ఎంఎల్‌హెచ్‌పి జయశ్రీ, ఏయన్‌యంలు రెడ్డెమ్మ, అనిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్ నమోదు తప్పనిసరి

## - తక్షణమే జ్ఞానభూమి కళాశాల లాగిన్‌లో నమోదు చేయండి

**తిరుపతి కలెక్టరేట్ - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ పొందుటకు ముఖ్యమైన ప్రక్రియ ప్రారంభమైందని, తిరుపతి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలల యాజమాన్యాలు తమ ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ, కాపు, ఈబీసీ విద్యార్థుల వివరాలను ఫ్రెష్, రిన్యువల్ విభాగాల్లో జ్ఞానభూమి కళాశాల లాగిన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తిరుపతి జిల్లా షెడ్యూలు కుల సంక్షేమ, సాధికారత అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రక్రియలో విద్యార్థుల ఆధార్ ఆధారిత అథెంటికేషన్ తప్పనిసరి అని, గ్రామ, వార్డు సచివాలయాల్లో విద్యా సంక్షేమ సహాయకులు (డబ్ల్యూఈఏ) లాగిన్ ద్వారా సిక్స్ స్టెప్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ప్రతి కళాశాల యాజమాన్యం ఈ వివరాలను సెప్టెంబర్ 30వ తారీఖు లోపు పూర్తి చేయలని స్పష్టం చేశారు. ఈ స్కాలర్షిప్ ద్వారా అర్హత పొందిన విద్యార్థులకు వారి విద్యను కొనసాగించేందుకు ఆర్థిక సహాయం అందించబడుతుందని, సకాలంలో నమోదు చేయని విద్యార్థులకు స్కాలర్షిప్ ప్రయోజనం లభించదని ఆ ప్రకటనలో తెలియజేశారు.

# కనకదాసు అందరికీ పూజ్యులు

## - జబ్బల శ్రీనివాసులు




**తిరుపతి ప్రెస్ క్లబ్ - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** కనకదాసు కురబ కులానికే పూజ్యుడు కాదని అన్ని కులాలకు చెందిన వాడని రాష్ట్ర కురబ, కురుమ, కురవ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ అక్టోబర్ 5వ తారీఖున తిరుపతి నందు కనకదాసు విగ్రహావిష్కరణ తిరుపతిలో ఉన్న కొందరు వ్యక్తులు ఇతర జిల్లాల వారికి, కురుబ సంఘానికి ఎటువంటి బాధ్యతలు లేవని విగ్రహం కమిటీ సభ్యులు పేర్కొనడం సరియైన నడవడికి కాదని అన్నారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన తిరుపతి పట్టణంలో కనకదాసు విగ్రహవిష్కరించేటప్పుడు అన్ని రాష్ట్రాల కురబ కుల పెద్దలకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సంఘం పట్టని వారు రాష్ట్ర అధ్యక్షుడు పైన, రాష్ట్ర సంఘం విధివిధానాల పైన నిరాధారణమైన ఆరోపణలు చేయడం తగదని, వ్యక్తిగత దూషణలు చేసిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న తరిగొండ ఈశ్వరయ్య, గిరిబాబు, రామాంజనేయులు, రమణయ్య పాల్గొన్నారు.

# కృత్రిమ కాలుకు కొలతలు

## - అర్హుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి కలెక్టరేట్ - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** తిరుపతి జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాలు (ఆర్టిఫిసియల్ లింబ్స్) క్యాంప్ నందు కాలు కొలతలు తీసుకోవడం జరుగుతుందని, కావున కృత్రిమ కాలు కావలసిన అర్హులు 9989206667, 9000010390, 9885529768, 9347131683, 8500930530 అర్హత కలిగిన వారు నెంబర్లను సంప్రదించి తమ వివరాలను నామోదు చేసుకోవాలని, అర్హులు సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి జిల్లా విభిన్న ప్రభావంతులు, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ప్రకటనలో తెలియజేశారు.

# ఆరోగ్య మెలకువలపై అవగాహన



**పెద్దపంజాణి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని రాయలపేట ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రాయలపేటలోనూ, పెద్దపంజాణి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో లింగాపురం (పెద్దరికుంట) లో రక్త పరీక్షలు, షుగర్, బిపి, డెంగ్యూ, మలేరియా పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. అలాగే అందరికీ ఆరోగ్య సలహాలు మంచి పోషక ఆహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కలిసిన వాల్మీకి సంఘ నాయకులు



**పెద్దపంజాణి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆలకుప్పం రాజన్నను బుధవారం పెద్దపంజాణి మండలం వాల్మీకి సేవా సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎం.శంకరప్ప, ప్రధానకార్యదర్శి సుబ్రమణ్యం, లింగాపురం సర్పంచ్ రుద్ర మూర్తినాయుడు, పెద్దారి కుంట మాజీ సర్పంచ్ ఓ. గంగప్ప.హ, లింగాపురం మాజీ సర్పంచ్ ఏ.చలపతి తదితరులు ఆయనను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**సత్యవేడు - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** సత్యవేడు పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను భాజపా నేతలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద మండల భాజపా అధ్యక్షులు ఎస్.బాలాజీ ఆధ్వర్యంలో పలువురు నేతలు కేకను కట్ చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఏకైక నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో నడుస్తున్నట్టు గుర్తు చేశారు. పైగా మోదీ నాయకత్వం దేశానికే కాదు రాష్ట్రానికి కూడా బలమన్నారు. 2047 నాటికి ఆత్మనిర్భర్ భారత్ను సాకారం చేయాలనే దీక్ష సాగుతున్న నాయకుడు మోదీ, గత పదకొండేళ్లుగా భారత దేశం ఆత్మవిశ్వాసం, స్వావలంబనతో కొత్త విజయాలను అందుకున్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు మోహన్ బాబు, సి.వెంకటేశులు, నరేంద్ర, శ్రీకాంత్, వినోద్, గిరిధర్, రవి, రాజ, దినకర్, పార్థసారథి, భువనేశ్వర్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు




**చౌడేపల్లి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** మండల కేంద్రమైన చౌడేపల్లిలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక బస్టాండ్లో భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్డు అందించారు. దేశంలో సుస్థిరపాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కడియాల మనోహర్, రాష్ట్ర ఐటీ సెల్ సభ్యుడు గందోడి ప్రవీణ్ కుమార్, ఎస్సీ సెల్ నాయకులు శేఖర్ బాబు, బీసీ నాయకుడు రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిపై దాడి
### - పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు



**బైరెడ్డిపల్లి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** మండలంలోని తాతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ తాపీ మెస్త్రీగా కడప జిల్లాలో పని చేసుకొని కొన్ని రోజుల నిమిత్తం తన గ్రామానికి చేరుకొని వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్న వ్యక్తి పై దాడి చేసి గాయపరిచినట్టు మీడియాకు వెల్లడించిన వివరాల మేరకు మంగళవారం రాత్రి తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో బాలేపల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణ రెడ్డి వారి అనుచరులు కొంతమంది నన్ను నిద్ర లేపి మాట్లాడే పని ఉందని తీసుకెళ్లి ఇష్టానుసారంగా గొడ్డును బాదినట్లు బాధి, ఒంటిపైన వాతలు పడేలా ప్లాస్టిక్ పైపుతో దాడి చేసినట్లు వాపోయాడు. అకారణంగా ఎందుకు నన్ను కొడుతున్నారని ప్రశ్నించగా నానా దుర్భసలాడుతూ మరోసారి మూకుమ్మడిగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే బైరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయాలకు వైద్యం చేయించుకున్నారు. నన్ను బాదినట్టు మరెవరినైనా బాధి ఉంటే వాళ్ళు బతికుండే వాళ్ళు కాదని మీడియా ముఖంగా కన్నీరు పెట్టుకున్నాడు. ఘటనపై బైరెడ్డిపల్లి మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాము. మేస్త్రి పని చేసుకుంటూ బతుకుతున్న నన్ను అకారణంగా కొట్టి ఊర్లో తలెత్తుకోకుండా చేయడం బాధించింది. దయచేసి నన్ను కొట్టిన వ్యక్తులపై కేసు నమోదు చేసి మరెవరికి ఇలాంటి ఘటనలు తావు లేకుండా న్యాయం చేయాల్సిందిగా కోరాడు.

## శ్రీ గంధం చెట్టు అక్రమంగా నరికివేత



**చౌడేపల్లి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** శ్రీ గంధం చెట్టును అక్రమంగా నరికి దొంగలించుకుని వెళ్లారని రైతు తెలిపాడు. రైతు మునీంద్ర కథనం మేరకు... మండలంలోని ఏ కొత్తకోట పంచాయతీ అగ్రహారం గ్రామానికి సమీపంలోని నల్లరాల వంక వద్ద తన వ్యవసాయ భూమి ఉందని. రాత్రి వర్షం కురుస్తున్న సమయంలో మిషన్ తెచ్చి 200 కిలోలు ఉన్న శ్రీగంధం చెట్టును దొంగతనంగా కోసుకొని వెళ్లారని రైతు వాపోయాడు. ఏళ్ల తరబడి చెట్టును పెంచితే దొంగల పాలు అయిందని అతను అంటున్నాడు.

# దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ

### - కూటమిపై విష ప్రచారమే వైసీపీ అజెండా - టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ యొక్క ప్రధాన సిద్ధాంతమని, అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయకుండా అభివృద్ధి సాధించామని పచ్చి అబద్ధాలు చెప్పడం, వైసిపి అధికారం కోల్పోయిన తర్వాత కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని అనేక రకాలుగా అడ్డుకోవడం అభివృద్ధి జరగటం లేదని కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేయడమే ఎజెండాగా పెట్టుకొని, తప్పుడు ప్రచారాలకు వైసిపి పేటియం బ్యాచ్ తెర లేపారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.., నాడు ఉండవల్లిలో ప్రజా వేదిక నిర్మాణానికి రూ.9 కోట్లు రూపాయల ఖర్చు అయితే, రూ.900 కోట్లు ఖర్చు చేశారని అబద్ధపు ప్రచారం చేసి, చివరకు దాన్ని జగన్ పేటీఎం బ్యాచ్ కూల్చివేసి సంబరాలు చేసుకున్నారని ఆయన విమర్శించారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో తమకు వ్యతిరేక తీర్పులు ఇచ్చిన హైకోర్టు జడ్జీలపై తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర వైసీపీ దన్నారు. సొంత బాబాయ్ ని పాశవికంగా గొడ్డలి పోటుతో చంపి నారసురా రక్త చరిత్ర అని విష ప్రచారం చేసిన నీచులు వైసిపి పేటీఎం బ్యాచ్ అని ఆయన విరుచుకుపడ్డారు. లేని పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని వైసిపి విష ప్రచారం చేశారని ఆయన విమర్శించారు. నీచులు ఎప్పుడు నీచులుగానే ఉంటారని వైసీపీ ముఠాని చూస్తే అర్థం చేసుకోవచ్చునన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమం జోడెద్దుల బండి మాదిరి పరుగులు తీస్తూ ప్రజల మోమున చిరునవ్వులు మళ్ళీ చిగురిస్తుంటే వైసీపీ ముఠా తట్టుకోలేకపోతోందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రాజధాని అమరావతి మొదలుకొని విశాఖలో పెట్టుబడుల దాకా ప్రతి అంశంపైనా బురదజల్లడమే వైసీపీ ఏకైక ఎజెండా అని ఆయన విమర్శించారు. అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, పోలవరం కాఫర్ డ్యాం, అమరావతి నిర్మాణాలు, పులివెందుల ఎన్నికలు సహా ప్రతి అంశంలో వైసిపి పేటియం బ్యాచ్ తప్పుడు విష ప్రచారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన సంఘటనలను నీచంగా మార్ఫింగ్ వీడియోలు, ఫొటోలతో తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆయన విమర్శించారు. ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దేశంలో ఎక్కడో జరిగిన వీడియోలను ముడిపెట్టి, మమ్మల్ని అన్యాయంగా ఓడించారని దొంగ ఏడ్పులు ఏడవటం వైసీపీకే తెలిసిన నీచ రాజకీయాలన్నారు. వాగులో నీరు పొంగితే ఊరు మొత్తం మునిగిందని తప్పుడు ప్రచారం చేస్తూన్నారని ఆయన విమర్శించారు. టీడీపీ స్థాపన నుంచి ప్రతి అంశంలో సమన్యాయం పాటిస్తుంటే 15 మంది కమ్మ మంత్రులు అని ఫేక్ వార్తలను వైసిపి పేటీఎం బ్యాచ్ పుట్టించారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ రాష్ట్రంలో మతపరమైన, కులపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకు వైసీపీ పేటీఎం బ్యాచ్ చెయ్యని నీచ ప్రయత్నం లేదని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఒక యాక్సిడెంట్లో చనిపోయిన పాస్టర్ ప్రవీణ్ మృతిని హత్యగా చిత్రీకరించి, దానికి ముస్లిం సమాజాన్ని ముడిపెట్టి, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నించిన వైసీపీ దుష్ట శక్తి, సమాజంలో విద్వేషాన్ని రెచ్చగొట్టడానికి ఎంతటి దిగజారుడు పనులకైనా వెను వెనుకాడరని నిరూపించారని ఆయన విమర్శించారు. దేవుడి విషయంలో కూడా ఇంత దిగజారుడుగా విషం కక్కడం వైసీపీకి తప్ప మరెవరికీ సాధ్యం కాదని, తిరుపతిలో గోశాలలో ఆవులు చనిపోయాయని, తిరుమల క్యూలైన్లలో భక్తులు ఆకలితో అల్లాడిపోతున్నారని, శ్రీశైలంలో లడ్డూ ప్రసాదంలో కీటకం వచ్చిందని, ఇలా పవిత్ర దేవస్థానాలను కూడా వైసిపి పేటీఎం బ్యాచ్ విష ప్రచారానికి వాడుకుని వాటి పవిత్ర దెబ్బతీయడానికి ఏ మాత్రం సిగ్గు లేకుండా కుట్రలు చేశారని ఆయన విమర్శించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ తొలి నుంచి విషం చిమ్ముతూనే ఉందని 2014-2019 మధ్య "భ్రమరావతి", "కమ్మవారి రాజధాని", " చిన్న వాన వస్తే అమరావతి రాజధాని ప్రాంతమంతా మునిగిపోతుందని "ప్రపంచ బ్యాంకు అప్పు ఇవ్వలేదు", "కట్టడాలు గ్రాఫిక్స్" అని ఎన్నో నీచ ప్రచారాలకు వైసిపి నాయకులు కొందరు విష ప్రచారం చేశారని ఆయన విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక (2019-2024) లో జగన్ రాజధానిని మూడు ముక్కలాట ఆడి, రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన వైసిపి దుర్మార్గులు, ఇప్పుడు మళ్లీ "వరదలో అమరావతి మునిగిపోయిందని" అబద్ధాలు విష ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రకాశం బ్యారేజీకి ఉన్న 70 గేట్లలో ఒక్కటి మొరాయించి, మిగిలిన 69 గేట్ల ద్వారా వరదనీరు స్వేచ్ఛగా దిగువకు పోతున్నా వైసిపి దిగదారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రకాశం బ్యారేజీ పనిచేయని గేటు వల్ల విజయవాడ మునిగిపోతుందని వైసిపి విష ప్రచారానికి శ్రీకారం చుట్టారని ఆయన విమర్శించారు. వరద సహాయక చర్యలలో కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలకు రూ.23 లక్షలు ప్రభుత్వం ఖర్చు పెడితే రూ.23 కోట్లంటూ తప్పుడు ప్రచారం చేశారని ఆయన తెలిపారు. టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు క్రిస్టియన్ అంటూ సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్ల ద్వారా ప్రచారం చేయించారని ఆయన విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు పెట్టుబడిదారులను బెదిరించి, భయపెట్టిన ఈ దొంగల ముఠా, ఇప్పుడు విశాఖలో టీసీఎస్ వంటి ప్రముఖ సంస్థలకు భూములు కేటాయిస్తే, దానిపై తప్పుడు ఆరోపణలు చేసి, కోర్టుల్లో కేసులు వేయించేంత దిగజారిందిని, పెట్టుబడులు రాష్ట్రానికి రావడం చూసి కడుపు మంటతో ఊగిపోతున్న వైసీపీ ముఠా అభివృద్ధిని అడ్డుకోవడమే తమ ఏకైక ఎజెండాగా పెట్టుకుందని పాతర్ల రమేష్ వైసీపీ పై తీవ్ర విమర్శలు గుప్పించారు.

### మండల సర్వసభ్య సమావేశంలో
# అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు



**చౌడేపల్లి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను పలు అంశాలపై ప్రజాప్రతినిధులు నిలదీశారు. పశు సంపదపై ఆధారపడి జీవించే రైతుల నుంచి మందులకు డబ్బులు వసూలు చేస్తున్నారని మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పశు వైద్యాధికారి పవన్ ను ప్రశ్నించారు. నిత్యము రోగులతో రద్దీగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రిలో 108 సేవలు లేవని, ఇటీవల దుర్గ సముద్రం వద్ద ఆటో ప్రమాదంలో దాదాపు 15 మంది కూలీలు గాయాల పాలయ్యారని, అయితే 108 వాహనం లేకపోవడం వల్ల సొంత ఖర్చుతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారని, జడ్పిటిసి దామోదర్ రాజు వైద్యాధికారిని మోనాను నిలదీశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో నూతనంగా వాహనం మంజూరు అయిందని. అయితే ప్రస్తుతం వాహనం మరమ్మతు గురైన తర్వాత అత్యవసర సమయం కాబట్టి వెంటనే 108 వాహనం తెప్పించుకోవాల్సి ఉందన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా 108 వాహనాన్ని వెంటనే ఆసుపత్రికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా నాడు, నేడు పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో, ప్రభుత్వ పాఠశాలల్లో భవనాల నిర్మాణాలు ఆగిపోయాయని, ఇలా అయితే చదువులు ఎలా సాగేదని ప్రశ్నించారు. దీనితోపాటు తాను మండల వ్యాప్తంగా గల చారాల, పుదిపట్ల, మేకల చిన్న పల్లి తదితర పాఠశాలల్లో తన సొంత నిధులు దాదాపు రూ 1.50 కోట్లు ఖర్చుపెట్టి, భవనాలు, ప్రహరీ గోడలు, వంటివి నిర్మించాలని, ఆయా పాఠశాలల్లో ఏవైనా కార్యక్రమాలు జరిగితే జడ్పిటిసిగా తనకు ప్రోటోకాల్ లేదని, అయితే దాతగా అయిన గుర్తించి, పాఠశాలల్లో ఏమి జరుగుతున్నాయో తెలపాలని ఎంఈఓ కేశవరెడ్డిని కోరారు. వీటితో పాటు పలు అంశాలపై అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీశారు. అనంతరం ఆయా శాఖల పనితీరును అధికారులు సభలో వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాజుల రామ్మూర్తి, సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్, తహసిల్దార్ పార్వతి, ఇన్చార్జి ఎంపిటిఓ అహ్మద్, మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి వర్షపు నీరు




**చౌడేపల్లి - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి వర్షపు నీరు రావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కళాశాలలోకి నీరు రావడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ఉన్న రాజు కాలువ పూడ్చివేయడం, చుట్టూ ఉన్న వ్యక్తులు మట్టిని తోలుకోవడం వల్ల నీరు కళాశాలలోకి ప్రవేశించినట్లు ప్రిన్సిపాల్ జయప్రకాష్ తెలిపారు. ఈ విషయంపై గత మూడు నెలలుగా అధికారులకు తెలిపినప్పటికీ నామమాత్రంగా జెసిబి తో పనులు చేయించారని, శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయన కోరుతున్నారు. కళాశాలలోకి నీరు వచ్చేయడం వల్ల విష సర్పాలు ప్రవేశించి విద్యార్థులను భయాందోళనకు గురిచేస్తోందని ఆయన అన్నారు. కళాశాల చుట్టూ ఉన్న కాలువలు రాజు కాలవలను గుర్తించి దురాక్రమణలు తొలగిస్తేనే వర్షపు నీరు కళాశాలలోకి రావని, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కనే గోడను నిర్మించడం వల్ల అధికంగా నీరు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు కళాశాల నుంచి తాసిల్దార్ వరకు నినాదాలు చేసుకుంటూ వచ్చి అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులు కళాశాలను సందర్శించి శుభ్రపత్తికమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం ప్రధానం



**బంగారుపాళ్యం - ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు, ఎన్ పి.రాధాకృష్ణ, వాణిజ్య విభాగం అధ్యక్షుడు మాధవనాయుడు, తగ్గువారిపల్లి ఉప సర్పంచ్ లోకనాథనాయుడు, సూరి నాయుడు, నాసీర్ ఖాన్ తదితరులు విచ్చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మహిళల ఆరోగ్యం బలమైన కుటుంబం అని ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బలంగా ముందుకు సాగుతుందన్న ఉద్దేశ్యంతో మన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గుజరాత్ లో ప్రవేశ పెడుతున్నారని మన రాష్ట్రంలో విశాఖపట్నంలో మన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ముఖ్య అధితులు మాట్లాడుతూ మహిళల కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల్లో 3 మహిళ కోసమే అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, మహిళలు, పేషెంట్లు పాల్గొన్నారు.

### డీఎస్సీ ఎంపికైన అభ్యర్థులకు

# ముఖ్యమంత్రిచే అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ మంజూరు

**తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** తిరుపతి జిల్లా నుంచి డీఎస్సీ (డీఎస్సీ) ద్వారా ఎంపికైన అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ మంజూరు చేయనున్నట్లు తిరుపతి జిల్లా విద్యా శాఖ అధికారి కేవిఎన్. కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్సీ అభ్యర్థుల రిజిస్ట్రేషన్ కోసం చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రత్యేక రిజిస్ట్రేషన్ కేంద్రం ఏర్పాటు చేయబడినదని, అభ్యర్థులు సెప్టెంబర్ 18 ఉదయం 7 గంటలకు కాలేజీ వద్దకు ఫోటో, గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు వంటి వాటితో



కాల్ లెటర్‌తో హాజరై రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసిన తరువాత అభ్యర్థులకు ఒంగోలులో రాత్రి వసతి కల్పించబడుతుందని, తదుపరి ప్రత్యేక బస్ సౌకర్యం ద్వారా విజయవాడకు తరలింపుచేసి, అక్కడ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ అందజేయబడతాయని, అనంతరం అభ్యర్థులను తిరుపతికి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి కెవిఎన్ కుమార్ అభ్యర్థులను సమయపాలనతో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొనాలని ఆ ప్రకటనలో తెలియజేశారు.

# గాలి కుంటువ్యాధి నిరోధక టీకాలు

**సత్యవేడు – ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం వల్ల పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించుకోవచ్చునని సత్యవేడు మండలం ఇరుగుళం వెటర్నరీ డాక్టర్. దయాకర్ చెప్పారు. బుధవారం స్థానిక పశుసంవర్ధక శాఖ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో పలు పశువులకు గాలికుంటు నిరోధక టీకాలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్. దయాకర్ మాట్లాడుతూ పశువులు తీవ్రమైన జ్వరం, నోటి నుంచి చొంగ, నోరు కాలి గిట్టలు మధ్య పుండ్లు వంటివి రావడం గాలికుంటు వ్యాధి లక్షణాలుగా పేర్కొన్నారు. దీన్ని పూర్తి నిర్మూలన కోసమే జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం అమలు జరుగుతున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రధానంగా నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయాలన్నారు. తద్వారా వ్యాధి సోకిన మగ పశువుల్లో కూడా తగ్గే పని సామర్థ్యాన్ని



పూర్తిగా అరికట్టవచ్చును అన్నారు. దీంతో పాటు దూడల్లో మరణాలు తగ్గించి ఆరోగ్యకరంగా ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. కాగా తొలి రోజు బుధవారం 780 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. మండలంలో 5476 పశువులకు 4365 బర్రెలకు టీకాలు వేయాల్సి ఉన్నట్టు పశుసంవర్ధక శాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు పలువురు పాల్గొన్నారు.

# సింగిల్ విండో ఛైర్మన్‌గా ప్రకాష్‌నాయుడి ప్రమాణ స్వీకారం

**కేవీబీపురం – ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** కోవనూరు సింగిల్ విండో ఛైర్మన్‌గా ఎన్నికైన ప్రకాష్ నాయుడు, సభ్యులు వెంకటేష్, రమణయ్యలు బుధవారం సత్యమే నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ, రైతుల విశ్వాసమే నాకు శక్తి. సింగిల్ విండో ద్వారా రైతులకు సమయానికి ఎరువులు, విత్తనాలు, రుణ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తాను. నా పదవిని ప్రజల సేవకే అంకితం చేస్తాను అని స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకార వేడుకలో ప్రసంగించిన ప్రజాప్రతినిధులు ప్రకాశ్ నాయుడు నాయకత్వంలో రైతులకు మరిన్ని సౌకర్యాలు అందుతాయని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేస్తారని మాకు నమ్మకం ఉందిఅని పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహా యాదవ్, ఉమ్మడి చిత్తూరు జిల్లా డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హేమలత, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు



రామంజుల నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్, జిల్లా రైతు అధ్యక్షుడు కనపర్తి గోపీనాథ్ రెడ్డి, నియోజకవర్గ యువత అధ్యక్షుడు లక్ష్మీపతి రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాదు, యువత అధికార ప్రతినిధి సురేష్ రెడ్డి నాయకులు, వాసు నాయుడు, దైత సాయి కృష్ణ చౌదరి, అఖిల్, చందు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలి

**కార్వేటినగరం – ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని కార్వేటి నగరం ఎంపీపీ లతా బాలాజీ అన్నారు. మండల కేంద్రము లోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని డాక్టరులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ పరీక్ష లు, క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. మహిళల కోసం అక్టోబర్ 2 వరకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పలు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. గర్భవతులకు మూడు దఫాలుగా ఐదు వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని, ముందుగా వివరాలను ప్రభుత్వ ఆసుపత్రులు నమోదు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని



తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు లక్ష్మీపతి, దివ్య, కృష్ణ కాంత్, మోహన, యూసఫ్, డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్, సర్పంచ్ ధనుంజయ్ వర్మ, సిహెచ్ సి, సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో కొత్త క్వారీ ప్రయత్నం

**కేవీబీపురం – ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పరిసరాల్లో గుర్తు తెలియని వ్యక్తులు గత మూడు రోజులుగా కొత్తగా క్వారీ స్థాపించేందుకు ప్రయత్నాలు చేయడంతో గ్రామంలో ఆందోళన పరిస్థితి నెలకొంది. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని లగ్నం చేసే ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ గ్రామస్థులు ఇప్పటికే గ్రామంలో ఉన్న పాత క్వారీ కారణంగా త్రాగునీరు కలుషితం కావడంతో పాటు, వ్యవసాయానికి నీరు కూడా కలుషితమవడంతో రైతులు



పంటలు నష్టపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రాహ్మణపల్లి లో కొత్తగా క్వారీ స్థాపన జరగకూడదు. ఒకసారి అనుభవించిన నష్టాన్ని మళ్లీ గ్రామ ప్రజలు ఎదుర్కోవలసిన అవసరం లేదని అన్నారు. సంబంధిత విషయంపై తెలుగుదేశం పార్టీ సత్యవేడు నియోజకవర్గం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డిని కలిసి వినతి పత్రానందించి క్వారీ పనులను ఆపాలని గ్రామస్తులు కోరారు. గ్రామస్థులు రమణయ్య, వెంకటేశులు, గోపి, పాతయ్య, బాలయ్య తదితరులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

# 12 ద్విచక్ర వాహనాల వేలం

### - రూ.1,51,000 ఆదాయం



**బంగారుపాళ్యం – ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన వివిధ కేసుల్లో పట్టుబడిన 13 ద్విచక్ర వాహనాలను మండల మెజిస్ట్రేట్ బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాలను వేలం వేయడం జరిగింది.ఇందులో రోడ్డు వే కలిగిన ఒక ద్విచక్ర వాహనం నిలిచిపోగా 12 ద్విచక్ర వాహనాలను వేలం వేయగా జీఎస్టీ తో కలిపి 1,51,000 రూపాయలు ప్రభుత్వ ట్రెజరీ ఆఫీసులో జమ చేయడం జరుగుతుందని సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు.

# నానో యూరియాతో అధిక దిగుబడులు



**కార్వేటి నగరం – ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** కార్వేటినగరం మండల కేంద్రంలో బయో ఫెర్టిలైజర్స్, నానో యూరియా, నానో డిఏపిలపై మండల రైతులకు అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఏడిఏ ఉమా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు యూరియాతో పాటు ఎకరం పొలానికి 500 నానో యూరియాను వినియోగించుకోవాలని, దీని వలన అధిక దిగుబడులు వస్తాయని సూచించారు. మండలంలో యూరియా కొరత లేకుండా రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి హేమలత సిబ్బంది గాయత్రి, హేమాద్రి, సుమ, రైతులు కుప్పారెడ్డి దాము రెడ్డి, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతులకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలి

### - రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ చందు రాజు



**కార్వేటినగరం – ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** మండలంలోని ఆర్‌కెవిబి పేట పంచాయతీ పరిధిలోని చెరుకు పంటలను అగ్రికల్చర్ సైంటిస్ట్, పద్మ శ్రీ అవార్డు గ్రహీత బక్షిరామ్ పరిశీలించారు. రాజుల కండ్రిగ వద్ద రైతు ప్రకాష్ రాజు పొలంలోని చెరుకు పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రెటరీ చందు రాజు గతంలో ఎస్ ఎన్ జి ఫ్యాక్టరీ వారు రైతులకు 3 లక్షల రూపాయలు రుణాలు ఇచ్చి చెరుకు రైతులను ప్రోత్సహించే వారిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎస్ఎన్ జి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



**తంబళ్లపల్లి – ఆంధ్రనాడు, సెప్టెంబర్ 17:** తంబళ్లపల్లి మండల కేంద్రంలో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బుధవారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కూటమి నాయకులు వైద్యాధికారిణి తేజశ్విని, వైద్యులు విక్రాంత్ రెడ్డితో కలసి రోగులకు పాలు పండ్లు, బ్రెడ్డు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు వెంకటరమణ, మాజీ మండలాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ రెడ్డి,మగ్గాలు లక్ష్మయ్య, హరినాథ రెడ్డి, సుబ్బయ్య, రాజారెడ్డి, యుగంధర్ రెడ్డి, టీడీపీ పరసుతోపు గ్రామాధ్యక్షుడు శివకృష్ణ, మండల వికలాంగ అధ్యక్షులు రామాంజులు, గోపిదిన్నె శ్రీనివాసులు, కొటాల మల్లి, పీర్ల మాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published Edited and Owned by M.HARIBABU, Printed at AKSHARA PRINTERS, 1st Floor, SSS Complex, Air Bypass Road, Tirupati Town, Tirupati District, A.P.,
Published at AKSHARA PUBLICATIONS, Tirupati, Editor : M.Hari Babu , Cell : 9490400684, RNI: 2009/28733